తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, సెప్టెంబర్ 08, 2025 | సంపుటి-1 సంచిక-267 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఐదు కోట్ల రూపాయలతో మహిళా శక్తి భవనం
- పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



4

### మెరుగైన వైద్య సేవలు అందించండి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పాపన్నపేట పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్




3

# నర్సాపూర్ కాంగ్రెస్‌లో ఆ..నలుగురు !

## నియోజకవర్గంలో నాలుగు స్తంభాలాట

- కేడర్ బలంగా ఉన్నా నేతల మధ్య దూరం
- అంతర్గత విబేధాలతో కార్యకర్తల్లో ఆందోళన
- నేతల్లో కనిపిస్తున్న ముందుచూపు ?
- నేతల చూపంతా నియోజకవర్గం సీటుపైనే

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నాలుగు స్తంభాలాట కొనసాగుతుంది. ముఖ్య నేతలు ఎవరికి వారే వ్యవహరిస్తుండడంతో కార్యకర్తలు ఏ వైపుకు వెళ్ళాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పార్టీ కార్యకర్తల్లో మంచి జోష్ నెలకొంది. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలువక పోవడం కొంత నిరాశ కలిగించినప్పటికీ ప్రభుత్వం వారిదే కావడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ కేడర్‌ను కాపాడుకుంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ప్రధానంగా నలుగురు నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో కార్యకర్తల్లో మాత్రం అయోమయం నెలకొంటుంది.


(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## ప్రశాంతంగా ముగిసిన శోభాయాత్ర, నిమ్మజ్జనం

- కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు
- గణపతి మండపాల నిర్వాహకుల, హిందూ సంఘాల నాయకులు, మిలాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీల కీలకపాత్ర
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



4



2

## అర్హులకు డబుల్ ఇళ్ల కేటాయింపు

- ఇళ్లను కిరాయికి ఇచ్చిన లబ్ధిదారులకు నోటీసులు జారీ
- అనర్హులుగా ఉన్నవారిని డబల్ బెడ్ రూమ్ నుండి తొలగింపు
- తహసీల్దార్ మధుకర్ రెడ్డి
- సిరి కథనానికి స్పందించిన తహసీల్దార్

సిరి ఎఫెక్ట్

## రోడ్లు చిద్రం జర భద్రం

రోడ్లన్నీ గుంతలమయం
ప్రయాణించాలంటే భయం



2

# రోడ్లు చిద్రం జర భద్రం

## రోడ్లన్నీ గుంతలమయం ప్రయాణించాలంటే భయం

**ఝరాసంగం సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** ఎక్కడ చూసినా గతుకుల రోడ్లే ప్రయాణికులను ఎవరిని కదిపినా గుంతల రోడ్ల బాధలే ఎవరికి చెప్పినా పట్టింపు లేదాయే సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారోనని వేచి చూడడమే తప్పా చేసేది ఏమిలేదన్నట్టుగా ఉంది ఝరాసంగం మండల పరిధిలోని పీఆర్ రోడ్లు. మండల పరిధిలోని జీర్లపల్లి వయా పెద్దచెల్మడా,ఝరాసంగం టు దిగ్వాల్,ఝరాసంగం టు రుక్మాపూర్,జీర్లపల్లి టు కోహీర్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్లన్నీ గుంతలమయమైనాయి.ఎప్పుడో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసిన బీటీ రోడ్లు నేటి వరకు మరమ్మత్తులకు నోచుకోలేదు. దీంతో అడుగడుగునా గుంతలు పడి రోడ్లు మొత్తం ఛిద్రమైనాయి.నిత్యం ఈ దారుల గుండా ప్రయాణించే వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండల కేంద్రంలో ప్రసిద్ది చెందిన కేతకీ సంగమేశ్వర ఆలయానికి హైదరబాద్,సంగారెడ్డి,సదాశివపేట్లతో పాటు కర్నాటక,మహారాష్ట్రల నుండి భక్తులు వస్తుంటారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు వారి అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. ఈ రోడ్లపై వాహనాలు నడపడమంటే నరకమే అని ప్రయాణికులు వాపోతున్నారు. గత నెల ఆగస్టు మాసంలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై ఉన్న గుంతలు చెరువులను తలపిస్తున్నాయి.గుంతలలో నీరు నిలువడంతో ప్రయాణికులకు ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొన్నది. రోడ్డు పక్క భాగాలు, కల్వట్లు కోతలకు గురైనాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్యాచింగ్ వర్క్ చేయించాలని ప్రయాణికులు,వాహనదారులు కోరుతున్నారు.








# చీకట్లో గ్రామాలు

- ప్రమాదాల బాటలో ప్రజలు
- వీధిదీపాలు లేక చీకట్లో పల్లెలు
- పండుగలకు వెలుగు కనిపించేనా
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



**పాపన్నపేట సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ వీధి దీపాలు వెలగకపోవడంపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం అయిందంటే చాలు గ్రామాలన్నీ చిమ్మచీకట్లో కూరుకుపోతున్నాయి. గతంలో వెలిగిన ఎల్.ఈ.డి. దీపాలు కూడా పనిచేయకపోవడంతో రోడ్లు, వీధులు ప్రమాదాలకు నిలయంగా మారాయని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల జాప్యంపై భగ్గుమంటున్న ప్రజలు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలిపోయిన వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సర్పంచులు, వార్డు మెంబర్ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం నియమించిన స్పెషల్ ఆఫీసర్లు తమ సమస్యలను అస్సలు పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు భగ్గుమంటున్నారు. నిధులు లేవు ఉన్నతాధికారులకు తెలియజేస్తాం అంటూ జాప్యం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పాలకవర్గాలు ఉన్నప్పుడు తమ సొంత నిధులతోనైనా మరమ్మతులు చేయించేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకట్లో నడవడం వల్ల ఇప్పటికే పలువురికి ప్రమాదాలు జరిగాయని వాపోయారు. మరికొద్ది రోజుల్లో బతుకమ్మ, దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు దసరా దీపావళి పండుగలు వస్తుండటంతో పిల్లలు, పెద్దలు రోడ్లపైకి వస్తారని, పల్లే ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందే విధి దీపాలు ఏర్పాటు చేయాలని పల్లే ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. పండుగలు వస్తున్నా గ్రామాలు చీకట్లోనే ఉంటాయా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు..




# నర్సాపూర్ కాంగ్రెస్‌లో ఆ..నలుగురు !




## నియోజకవర్గంలో నాలుగు స్తంభాలాట

- కేడర్ బలంగా ఉన్నా నేతల మధ్య దూరం
- అంతర్గత విబేధాలతో కార్యకర్తల్లో ఆందోళన
- నేతల్లో కనిపిస్తున్న ముందుచూపు ?
- నేతల చూపంతా నియోజకవర్గం సీటుపైనే

**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నాలుగు స్తంభాలాట కొనసాగుతుంది. ముఖ్య నేతలు ఎవరికి వారే వ్యవహరిస్తుండడంతో కార్యకర్తలు ఏ వైపుకు వెళ్ళాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పార్టీ కార్యకర్తల్లో మంచి జోష్ నెలకొంది. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలువక పోవడం కొంత నిరాశ కలిగించినప్పటికీ ప్రభుత్వం వారిదే కావడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ కేడర్‌ను కాపాడుకుంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ప్రధానంగా నలుగురు నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో కార్యకర్తల్లో మాత్రం అయోమయం నెలకొంటుంది.**

## అందరి ఆరాటం సీటు కోసమేనా ?

**నర్సాపూర్ నియోజకవర్గంలో బలమైన కేడర్ ఉన్నప్పటికీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గురైంది. అయినప్పటికీ రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఎవరికి వారే కృషి చేస్తున్నారు. అయితే అందరి పోరాటం, ఆరాటం రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్టు కోసమేనని స్పష్టమవుతోంది. కానీ నియోజకవర్గం లో కాంగ్రెస్‌లో నాలుగు స్తంభాలాట కొనసాగడంతో కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటి నుండే నియోజకవర్గంలో పట్టు సాధించి అధిష్టానం దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. నాలుగు స్తంభాలాటలో ఎవరిది పైచేయి అవుతుందో వేచిచూడాల్సిందే.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్): గత అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమనుకున్నా బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటర్లు పట్టం కట్టారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల ముందు నుంచే పార్టీలో అంతరత విబేధాలు పొడచూపాయి. టికెట్టు కోసం పోటాపోటీ సాగగా చివరికి ఆవుల రాజిరెడ్డికి టికెట్టు రావడం, నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటమి చెందడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం తమదేకావడంతో కేడర్‌లో జోష్ కనిపిస్తోంది. ఈ నేపథ్యం లోనే ఎప్పటిలాగే కాంగ్రెస్ పార్టీలో నాలుగు స్తంభాలాట కొనసాగుతోంది. ఎవరికి వారే కార్యక్ర మాలు నిర్వహించుకుంటూ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఎవరి మద్దతుదా రులను వారే కాపాడుకుంటూ ఆదరిస్తున్నారు. ఎన్నిక ల ముందు ఉన్న కొద్దిపాటి ఐక్యత ప్రస్తుతం కనిపించడం లేదనే ప్రచారం సాగుతోంది.

### కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ

నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్టు పొంది పోరాడిన రాజిరెడ్డి ఎన్నికల్లో గెలుపొందలేక పోయారు. ఓటర్లు బీఆర్ఎస్‌కు పట్టంకట్టారు. అయినప్పటికీ నియోజకవర్గంలో స్వచ్ఛంద సంస్థ పేరుమీద సామాజిక కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులపై దృష్టిపెట్టారు. తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లప్పుడు చేదోడువాదోడుగా ఉంటూ నియోజకవర్గం లో మంచి గుర్తింపు పొందాలని కృషి చేస్తున్నారు. ఒకదశలో కాంగ్రెస్ పార్టీకి అండదండా రాజిరెడ్డి అనేలా పార్టీని కాపాడుకుంటూ వస్తూ తన కేడర్‌ను పెంచుకుంటున్నారు. ఇలావుండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవికి పోటీ ఎక్కువైంది. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అనుచరుడు మహిపాల్‌రెడ్డిని నియమించాలని ప్రయత్నం జరుగగా ఈ పదవి నర్సాపూర్ నియోజకవర్గానికి రావాలని కౌడిపల్లి మండలానికి చెందిన చిలుముల సుహాసినీ రెడ్డికి దక్కడంలో రాజిరెడ్డి కీలకపాత్ర వహించారు. ఇలా తన పట్టు సాధించుకుంటున్నప్పటికీ గ్రూపు విబేధాలతో తలనొప్పిగా మారిందని భావిస్తున్నారు.

### బీసీ మద్దతుతో ఆంజనేయులుగౌడ్.

నర్సాపూర్ నియోజకవర్గం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుగౌడ్ జిల్లా పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. బీసీ నేతగా ఉన్న ఆయన నియోజకవర్గంలో తనవర్గాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా అధ్యక్ష హోదాలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ రాష్ట్రస్థాయి నేతల దృష్టిలో పడేందుకు కృషి చేస్తున్నారు. ఆంజనేయులు గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆశీస్సులు మెండుగా ఉన్నట్లు చెబుతున్నారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో పార్టీ పరమైన కార్యక్రమాల్లో హన్మంతరావుకు వెన్నంటి ఉంటూ పాల్గొంటున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఆవుల రాజిరెడ్డికి, సుహాసినీరెడ్డితో దూరందూరంగా ఉంటున్నట్లు ప్రచారం సాగుతోంది. బీసీ బిడ్డగా తనకు రానున్న రోజుల్లో తప్పకుండా న్యాయం జరుగుతుందని భావిస్తూ తన మద్దతుదారులను కూడగడ ◌ుతున్నారు.

### ప్రత్యేక గుర్తింపు కోసం సుహాసినీరెడ్డి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం చిలుముల సుహాసినీరెడ్డి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన సుహాసినీరెడ్డి స్వతహాగా ముక్కుసూటి మనిషి కావడం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి దక్కడంతో జిల్లా వ్యాప్తంగా ఆమెకు గుర్తింపు లభించింది. అయితే రానున్న రోజుల్లో తనకంటూ ప్రత్యేక కేడర్‌ను తయారు చేసుకోవడానికి కృషి చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడితో చిలుముల కుటుంబానికి స్నేహబంధం ఉండడం ప్లస్ పాయింట్‌గా భావిస్తున్నారు. అయితే ఇటీవలిగా ఆవుల రాజిరెడ్డితో విబేధాలు పొడచూపినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే నర్సాపూర్‌లో మొన్నటి వరకు రాజిరెడ్డి తన కార్యాలయంగా నడిపిన సుహాసినీరెడ్డి ఇంటిని ఖాళీ చేయించడం వెనుక విబేధాలే కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### మౌనంగానే మదనరెడ్డి..

నియోజకవరంలో సీనియర్ నేతగా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన చిలుముల మదన్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ చాలా వరకు మౌనంగానే పరిస్థితులను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో ముగ్గురు నేతలు ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా ఉండడంతో ఈ పరిస్థితులను పరిశీలిస్తున్న మదన్‌రెడ్డి తన మద్దతుదారులను చాపకింద నీరులా కూడగడుతున్నారనే ప్రచారం సాగుతోంది. మదన్‌రెడ్డికి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- ఐదు కోట్ల రూపాయలతో మహిళా శక్తి భవనం
- పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం త్వరగా పూర్తయేలా పనులలో వేగం పెంచాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ను ఆదేశించారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 05 కోట్ల రూపాయల వ్యయంతో ఇందిర మహిళా శక్తి భవనాన్ని నిర్మించుకుంటున్నామని పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణం పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.

# మెరుగైన వైద్య సేవలు అందించండి



- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- పాపన్నపేట పీహెచ్‌సీని సందర్శించిన

**పాపన్నపేట సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** పాపన్నపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఆదివారం నాడు ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రి వార్డులు, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన శోభాయాత్ర, నిమ్మజ్జనం

- కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు
- గణపతి మండపాల నిర్వాహకుల, హిందూ సంఘాల నాయకులు, మిలాద్ ఉన్ నబీ ఉత్సవ కమిటీల కీలకపాత్ర
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్


సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :

తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణపతి ఉత్సవాలు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎంతో సంతోషంగా, ఆనందోత్సాహాల నడుమ కుల మతాలకు అతీతంగా జరిగాయని, 11 రోజులపాటు పూర్తి నిబద్ధతో విధులు నిర్వర్తించి, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేసినందుకు జిల్లా పోలీసు యంత్రాంగానికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి అభినందనలు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేసారు. అదేవిధంగా ప్రశాంతంగా గణపతి ఉత్సవాలను పూర్తి చేయడానికి సహకరించిన జిల్లా యువత, గణపతి మండపాల నిర్వాహకులు, హిందూ సంఘాల నాయకులకు, ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అర్హులకు డబుల్ ఇళ్ల కేటాయింపు

- ఇళ్లను కిరాయికి ఇచ్చిన లబ్ధిదారులకు నోటీసులు జారీ
- అనర్హులుగా ఉన్నవారిని డబల్ బెడ్ రూమ్ నుండి తొలగింపు
- తహసీల్దార్ మధుకర్ రెడ్డి
- సిరి కథనానికి స్పందించిన తహసీల్దార్

సిరి ఎఫెక్ట్






**ఆందోల్ ఆగస్టు 7 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేద కుటుంబాలకు కాకుండా, ఇండ్లు, బిల్డింగ్స్, ఉన్న వారికే డబల్ బెడ్ రూమ్ వచ్చాయి, అలాంటి వారిని వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. అర్హత ఉన్న లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇండ్లు ,బిల్డింగ్స్ , ఉన్న వారికే డబల్ బెడ్ రూమ్ వచ్చాయి. వచ్చిన వారిలో అందరూ కిరాయికి ఇచ్చారు , కొందరు ఖాళీగా ఉంచ్చారు. అలాంటి వారిని ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి. ఎంక్వయిరీ చేయించిన తర్వాత అవి కిరాయికి ఇచ్చారని తేలడంతో వారికి నోటీసులు జారీ చేశారు. డబల్ బెడ్ రూమ్ అనేది నిరుపేద కుటుంబలకు ఇవ్వాలనే ఆలోచనతో ఆందోల్ తాసిల్దార్ లబ్ధిదారులకు నోటీసులు జారీ చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం త్వరతగతిన నోటీసులు ఇచ్చి వెంటనే కిరాయి ఉన్న వారిని , ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఖాళీ చేయించి అర్హత ఉన్నవారికి ఇవ్వాలని తాసిల్దార్ కి మంత్రి ఆదేశించారు. అర్హత ఉన్న వారికి డబల్ బెడ్ రూమ్ ఇచ్చి అనర్వత ఉన్నవారిని ఖాళీ చేయించి అర్హత ఉన్నవారికి ఇస్తే వారు నివసిస్తారని ప్రభుత్వం తరపున ఆదేశాలు జారీ చేశారు.

# ఉత్తమ సేవలకు అపూర్వ సన్మానం



- రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా నాయకులు

**సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** ఎమ్ ఎస్ ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో వివిధ డిపార్ట్మెంట్ లలో రాష్ట్ర, జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయ ఉద్యోగులను జెడ్పిహెచ్ఎస్ పోతిరెడ్డిపల్లిలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాంచంద్రం మాట్లాడుతూ సమాజ నిర్మాతలు బావి భారత పౌరులను తీర్చిదిద్దే గురువులకు సన్మానం చేయడం చాలా సంతోషం అన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్తలుగా పని చేస్తున్నటువంటి ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర మరియు జిల్లాస్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అటువంటి ఉపాధ్యాయులను ఉద్యోగులను సన్మానించడం సంతోషకరం అన్నారు. ఎమ్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల నర్సింలు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు అడ్హ్యాసీ వల్ల పదోన్నతులలో చాలా నష్టం జరిగుతుంది అని అన్నారు ఈ సమస్య పరిష్కారం కొరకు ఉద్యమించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ పీజీహెచ్ఎం అవార్డు పొందిన సంగారెడ్డి ఎంఈఓ విద్యాసాగర్, జిల్లా లో ఉత్తమ పీజీహెచ్ఎం సంజీవ రావు, జెడ్పిహెచ్ఎస్ మారేపల్లి పిడి మనోహర్ జెడ్పిహెచ్ఎస్ మార్వేల్లి కమలాకర్ ఎస్ ఏ సోషల్, జి బి హెచ్ ఎస్ సంగారెడ్డి సదాకుల లక్ష్మణ్ ఎస్జిటి, ఎంపీపీ ఎస్ చెర్లగోపులారం ఆనంద్ ఎస్ జి టి ఎంపీపీ ఎస్ గోవిందపూర్ రాజకుమార్ డైరీ డిపార్ట్మెంట్, ప్రశాంత్ జిపిఓ లకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపాధ్యాయులు కృష్ణయ్య పీజీహెచ్ఎం జెడ్ పి ఎస్ ఎస్ పెద్దాపూర్, రిటైర్ పీజీహెచ్ఎం అమృత్,శ్రవణ్ కుమార్ , శాంతకుమార్, దుర్గాల శ్రీనివాస్, కిష్టయ్య,చంద్రయ్య తుల్జయ్య, గోపాల్, భీమయ్య, అశోక్, విజయానంద్, యాదయ్య,వరప్రసాద్ ప్రకాష్, నాగేశ్వర్, సాయిలు డా.మారుతీ, స్వామినాథ్,దుర్గయ్య, ప్రముఖ కవి దప్పోళ్ల రమేష్, న్యాయవాది మాతాంగి చిరంజీవి,ఇతరులు పాల్గొన్నారు..

# నరకాన్ని తలపిస్తున్న గుంతల రోడ్లు

- మహిళలు, చిన్నారుల రాస్తోరోకో




**అమీన్ పూర్, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధి పాటి గ్రామ శివారు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన ఎంపీఆర్ అర్బన్ సిటీ కాలనీ వాసులు, గుంతల రోడ్లు వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు, చిన్నారులుతో సహా కాలనీవాసులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ పటాన్చెరు పట్టణం నుండి పాటి గ్రామ చౌరస్తా గుండా కొల్లూరు వరకు నిత్యం వేలాదిమంది విద్యార్థులు, కార్మికులు, మహిళలు, స్థానికులు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తూ ఉంటారని, మున్సిపల్ ఆధ్వర్యంలో పన్నులు ఎలా వసూలు చేస్తున్నారో, రోడ్లు కూడా అలాగే బాగు చేయాలి అంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఇట్టి సమస్యపై ఎమ్మెల్యేను కలిసిన, వార్డు కార్యాలయంలో మెమోరాండం ఇచ్చినా ఎలాంటి చర్యలు లేకపోవడంతో రోడ్డుపైకి వచ్చామని కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేశారు. గుంతల రోడ్లలో స్కూల్ బస్సులు అటు ఇటు ఊగుతు ఉండడంతో చిన్నారులకు గాయాలు అవుతున్నాయని, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగులు సరైన టైమ్ కు ఉద్యోగానికి వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నామని మా బాధలు అర్థం చేసుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్లను బాగు చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు శెట్టి, అభిషేక్, శ్రీనివాస్, రమేష్ ,అమూల్, సోనియా, కుసుమ కిరణ్, శ్రవణ్ కుమార్, యశ్వంత్ ,శ్రీకాంత్, హరీష్, శంభు లింగం, ఏంపిఆర్అర్బన్ సిటీ కాలనీవాసులు, మిర్చి విలాస్ కాలనీవాసులు చిన్నారులు పాల్గొన్నారు.

# కొల్లూరు డబల్ బెడ్ రూమ్ సందర్శించిన హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతిరావు



**అమీన్ పూర్, సెప్టెంబర్ 7 (సిరిన్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ డబల్ బెడ్ రూమ్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సుచనల మెరాకి మేరకు, హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చలపతి రావు వారి బృందంతో కొల్లూరు-1 & 2 బ్లాక్ ల డబుల్ బెడ్ రూమ్‌లను సందర్శించి లబ్ధిదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ నివసించే ప్రజల అవసరాల కొరకు 108 అంబులెన్స్ సేవలు, 24×7 బస్తీదౌఖాన, అంకితభావంతో కూడిన సిబ్బందితో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జాతీయ చౌక ధరల దుకాణం, బస్సు సౌకర్యం, ప్రధాన రహదారిపై వీధిలైట్ల ఏర్పాట్లు, నివాసితుల సంక్షేమ సంఘం ఏర్పాటు, పోలీస్ అవుట్ పోస్ట్, స్మశానవాటికలకు స్థల కేటాయింపు, మందిరం, మసీదు చర్చి, గృహ జ్యోతి 200 యూనిట్ల పథకం, మొబైల్ టవర్లు, బ్యాంక్ మరియు ATM సెంటర్, అంగన్‌వాడీ పాఠశాల, ఫైర్ స్టేషన్ మొదలైన 19 ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు, లబ్ధిదారుల ఒంటరిగా లేరు అని, వారికి అండగా మేము ఉన్నామని, హామీ ఇచ్చారు. లబ్ధిదారులకు ఎవరికి కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లలో వారే ఉండాలని ఇతరులకు కిరాయిలకు ఇచ్చిన, విక్రయించిన వారి పట్టాలను రద్దు చేస్తామని గుర్తు చేశారు, జిల్లా కలెక్టర్, రామచంద్రపురం మండల, తెల్లాపూర్ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు, మరియు TSHCL MD గౌతమ్ ప్రతి 15 రోజులకు ఒకసారి పై సౌకర్యాలను సమీక్షిస్తామని తెలిపారు..

## చంద్రగ్రహణంతో భ్రమరాంబ
# సహిత మల్లికార్జున ఆలయం మూసివేత



**అమీన్ పూర్, సెప్టెంబర్ 7, (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున ఆలయాన్ని మూసివేశారు, ఆదివారం రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం రావడంతో మధ్యాహ్నం వరకు ఆలయ పూజలు నిర్వహించి మధ్యాహ్నం నుండి ఆలయానికి తాళం వేశారు, సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం నిత్యాకృత పూజలు నిర్వహించి, యధావిధిగా ఆలయం పూజలు భక్తులకు అందుబాటులో ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ బైన్నా సుధాకర్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదశర్మ తెలిపారు.

# మహా గర్జన సన్నాహక సదస్సు

- వికలాంగుల హక్కుల పోరాట సమితి మహా గర్జన సన్నాహక సదస్సుకు హాజరైన మందకృష్ణ మాదిగ




**అమీన్ పూర్, సెప్టెంబర్ 7 (సిరిన్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకత్వంలో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో పెన్షన్ పెంపు కోసం మహా గర్జన సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన కేసీఆర్ గడీల పండుకుని ప్రేక్షక పాత్ర వహిస్తున్నాడని, ప్రజల్లో తిరగడని, అసెంబ్లీకి రాడు అని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఘాటు వాఖ్యలు చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు రూ. 6 వేలు, చేయూత పెన్షన్ దారులకు రూ. 4 వేలు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఇవ్వలేదని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీటి గురించి మాట్లాడడని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించి పెన్షన్లు పెంచాలన్నారు. లేకపోతే ధర్నాలు, రాస్తారోకోలు తప్పవని హెచ్చరించారు. నాకు కులాలతో మతాలతో సంబంధం లేదని మానవత్వం గల మనిషినని 30 సంవత్సరాలు పోరాటం చేసి వర్గీకరణ తెచ్చుకున్న మేము అనేక సందర్భాల్లో పేద ప్రజల కోసం పోరాడిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ధని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, వికలాంగులు, చేయూత లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద వర్షం

- పంట పంట పొలాలపై నల్లటి బూడిద
- పట్టింపు లేని పరిశ్రమ యజమాన్యం
- మామూళ్ల మత్తులో పిసిబి అధికారులు
- డోంట్ కేర్ అంటున్న పిసిబి అధికారులు

**గుమ్మడిదల రూరల్, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** : తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద వర్షం కురిపిస్తున్న పట్టింపు లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. రైతన్నలు పంట పొలాలు నాశనం అవుతున్నాయని తమ బాధను వెల్లువిచ్చుకుంటున్న పట్టించుకునే అధికారులే కరువయ్యారు. మామూళ్ల మత్తులో పిసిబి అధికారులు మునగడం మూలాన ప్రజల పాలిటి శాపం గా మారింది. నెలవారి మామూళ్లకు పిసిబి అధికారులు అలవాటు పడిపోవడం మూలాన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు వచ్చిన పత్రికల్లో వచ్చిన చలనం మాత్రం కనిపించడం లేదు.గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలోని తిరుమల పేపర్ పరిశ్రమ నుండి బూడిద, నల్లటి పొగ బయటకు వెదజల్లుతున్నారు. చిన్నపాటి వర్షానికి రసాయన జలాలను వర్షపు నీళ్లతో పక్కనే ఉన్న పంట పొలాల్లోకి ఏదేచ్ఛగా వదులుతున్నారు. రాత్రి పగలు పరిశ్రమ నడవడంతో పక్కనే ఉన్న పంట పొలాల్లోకి బూడిద విడుదలడం మూలాన పశువుల సైతం చుట్టుపక్కల ప్రాంతాల్లో నేత మేయడానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుంది.



**వేదజిల్లుతుంది పశువులు నల్లటి పొగ వల్ల పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయి.**

**కలుషితమవుతున్న పటేల్ చెరువు నీరు**

తిరుమల పేపర్ పరిశ్రమ నుండి వచ్చే బూడిదతో పాటు రసాయన జలాలు మంబాపూర్ గ్రామానికి సంబంధించిన పటేల్ చెరువుకి పోవడం మూలాన మీరంతా కలిసుందాం మారుతుంది. అందులో ఉన్న చేప పిల్లలు చెరువుకిందున్న పంట పొలాలు నాశనం అవ్వడానికి కారణమవుతున్నది. బూడిద శరీరంలోకి వెళితే ఎక్కువగా ఊపిరి తిత్తులు సంబంధిత వ్యాధులు వల్ల ఆరోగ్యం దెబ్బ తీస్తుంది అని తెలిపారు తిరుమల పేపర్ పారిశ్రామ్మపై ఉన్నత అధికారులు పీసీబీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు తెలిపారు.

# కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 2 లక్షల సొంత నిధులతో సాయి భగవాన్ కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు
- త్వరలో అందుబాటులోకి మినీ ఫంక్షన్ హాల్, పార్కు

**పటాన్ చెరు సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీలలో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని న్యూ సాయి భగవాన్ కాలనీలో రెండు లక్షల రూపాయల సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ తో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నిరంతర నిఘాకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రధాన కేసుల చేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి సీసీ కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా నూతన అమలులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్లలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీ ప్రజల కోసం అతి త్వరలో మినీ ఫంక్షన్ హాల్, పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సిఐ నరేష్, సీనియర్ నాయకులు మల్లేష్, బాలరాజు, ప్రమోద్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, కృష్ణ, జగదీష్, దాసు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** : తలసేమియా బాధితుల కోసం రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి నట్లు మెట్టు శ్రీధర్ తెలిపారు. లక్డారం మాజీ యం.పి.టి.సి రాంచద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని తలసేమియా భాదితచిన్నారుల సహాయార్థం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదర్శ ఉమ్మడి కుటుంబంగా రాంచెద్రారెడ్డి కొడుకులు కోడళ్ళతో కూతుల్లతో కలిసి ఉండటం ప్రస్తుత సమాజానికి ఆదర్శమని చెప్పారు. 70వ జన్మదినం సంధర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడాన్ని సమాజంపట్ల వారుకున్న అంకితభావాన్ని తెలియజేస్తుందన్నారు. బలమైన కుటుంబ వ్యవస్థలే భారతదేశానికి పట్టుకొమ్మలని మెట్టుశ్రీధర్ ఈ సంధర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదాతల నుండి 36 యూనిట్ల రక్తాన్ని సేకరించి వారికి సెర్టిఫికేట్లను అందించారు. ఈ కార్యక్రమంలో కండర క్షీణిత వ్యాధి బాధితుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మడపతి రవికుమార్, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కాసాల రాఘవేంద్ర రెడ్డి, వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గోపాల్ రెడ్డి, యువ ఇస్నాపూర్ చైతన్య దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు కంచిగారి మహేష్ కుమార్, నీటి వినియోగ దారుల సంఘం మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి, వాలంటీర్లు వెంకోబ, అన్వర్, జనార్దన్ రెడ్డి, బాపూ వెంకన్న, మణిరత్నం పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలే కలకాలం గుర్తింపు

- పేదల పక్షపాతి డాక్టర్ చంద్రశేఖర్
- కరోనా కాలంలో ప్రాణాలు కాపాడి అనేక మందికి పునర్జన్మ
- 46వేలకు పైగా విజయ వంతంగా ఆపరేషన్లు
- రాష్ట్ర మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి



**మెదక్ సెప్టెంబర్ 7 (సిరిన్యూస్):** మెదక్ జిల్లా ఆసుపత్రిలో గత 25 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవలే కొండాపూర్ సూపరింటెండెంట్ గా బదిలీపై వెళ్లి గత నెలలో పదవి విరమణ పొందిన డాక్టర్ పిప్పిరి చంద్రశేఖర్ సన్మాన కార్యక్రమం ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించారు.ఈకార్యక్రమానికి డాక్టర్లు,మిత్రులు ప్రముఖులు హాజరై ఆయన సేవలను కొనియాడారు.మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి పాల్గొని డాక్టర్ చంద్రశేఖర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.జీవితంలో ఎంత సంపాదించిన సంతృప్తి ఉండదని తాను చేసిన సేవలతోనే గుర్తింపు ఉంటుందన్నారు.ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తేనే వారు కలకా లం గుర్తుంచుకుంటారని అన్నారు. డాక్టర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న చంద్రశేఖర్ ప్రజలకు ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. ప్రముఖ న్యాయవాది లయన్స్ మాజీ గవర్నర్ కొల్మూరి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తన వృత్తిలో ఎంత బిజీగా ఉన్న మిత్రులకు ప్రాణమిస్తారని,లయన్స్ ద్వారా పేదలకు అనేక సేవాలాందించారాని, డబ్బులున్న లేకున్నా తను వైద్యం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడరని అభినందించారు. ఉపాధ్యాయులు ఆకుల రాంకిషన్ మాట్లా డుతూ కరోనాలో పునర్జన్మనిచ్చి ప్రాణాలు కాపాడరని,ఆయన కుటుంబం కంటే వృత్తినే ప్రేమించేవారన్నారు.టీచర్ సురేం దర్ గౌడ్ మాట్లాడు తూ వైద్యానికి వచ్చే ప్రతి పెషేంట్ తో ప్రేమగా మాట్లాడి వైద్యం చేసి పంపేవారని,వైద్య వృత్తికే వన్నెతేచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి డిఎం& ఎచ్ఓ, వెంకటేశ్వర్లు, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ల మల్లికార్జున గౌడ్,తోడుపునూరి చంద్ర పాల్, గూడూ రి కృష్ణ,మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్,బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కాశినాథ్, నాయిని ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మ్యాడం బాలకృష్ణ, రిటైర్డ్ ఎంఈఓ నీలకంఠం,నాగరాజు గౌడ్, ప్రముఖ ధనరాజ్ గౌడ్ డాక్టర్లు ఎస్ చంద్రశేఖర్ రావు,ఈ ఎన్ టీ కిరణ్,ప్రెస్ క్లబ్అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు,గడ్డమిది కృష్ణ గౌడ్,విశ్వం,భీమరి కిషోర్, జయరాజ్, ఆర్ కె.శ్రీనివాస్, లింగారెడ్డి, జుభేర్ అహ్మద్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ వేణుగోపాల్ రావు,కొండ శ్రీనివాస్, నాయకులు అధికారులు పాల్గొని సన్మానించారు.




# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ సాధ్యం

- ధనురాలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన రాజా యువజన సంఘం

**టేక్మాల్ సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** టేక్మాల్ మండలం ధన్నూర గ్రామంలో స్థానిక ఎస్సై రాజేష్ సూచనల మేరకు తక్షణమే స్పందించి విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాజా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో ధన్నూర గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన కూడలిలలో చౌరస్తా ప్రాంతాలలో రాజా యువజన సంఘం సభ్యులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల నియంత్రణతో పాటు, గ్రామానికి ప్రజలకు ఎంతో సెక్యూరిటీగా ఉంటుందని ఎస్సై రాజేష్ తెలిపారు. సీసీ కెమెరాలు బిగించి గ్రామాభివృద్ధికి దోహదపడుతున్న రాజా యువజన సంఘం సభ్యులను స్థానిక ఎస్సై రాజేష్, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గౌతం రాజ్, గ్రామ పెద్దలు అభినందించారు. ఇందులో రాజా యువజన సంఘ సభ్యులు దస్తగిరి, అంజన్న అభిషేక్ శ్రీను దుర్గాప్రసాద్ వెంకటేష్ మల్లేశం సన్నీ మహేష్ సుదర్శన్ కిషోర్ మధు ప్రణీత్ కన్నా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక Si రాజేష్ రాజా యూత్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల

# నూతన కార్యవర్గం ఎన్నిక

- కొల్చారం మండల అధ్యక్షులుగా సంజీవరావు



**కొల్చారం సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ చంద్ర హాజరయ్యారు ఎన్నికల పరిశీలకులుగా శ్యాంసుందర్ హాజరు కాగా. నూతన అధ్యక్షులుగా మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన బి సంజీవ రావు లాంఛనంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి అసోసియేట్ అధ్యక్షులుగా చోరీ గారి దశరథ రాములు ఉపాధ్యక్షులుగా సాజిత్ అలీ యూసుఫ్ బి నాగమ్మ షాబుద్దీన్ లను ఎన్నిక నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షులు నాయకులు రేగళ్ల వీరయ్య ఒక ప్రకటనలు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు

## టార్పాలిన్లను పంపిణీ చేసిన సానిక్ష ఫౌండేషన్



**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** హైదరాబాద్ కు చెందిన ఇక్షణ ఫౌండేషన్ సహకారంతో హెల్పింగ్ హ్యాండ్ హైదరాబాద్ వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండలం రామాయపల్లి ఖాజాపూర్ గ్రామంలో భారీ వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న నిరుపేదలు నీలా లక్ష్మి, ధరవత్ సురేష్, ధరవత్ దేవులి, ధరవత్ లాల్య, తదితరులకు టార్పలిన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఇక్షణ ఫౌండేషన్ సహా వ్యవస్థపకుడు రాజశేఖర్ రెడ్డి, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ, మహేష్, తెలంగాణ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలా సూపరింటెండెంట్, ఇక్షణ ఫౌండేషన్ సభ్యులు, రాజు, రవి తేజ, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, కిరణ్, శ్రీను గ్రామస్తులు శ్రీకాంత్, వినోద్, జీవన్ తదితరులు.

## మాజీమంత్రి హరీష్ రావును కలిసిన మన్సూర్



**శివంపేట్, సెప్టెంబర్ 7 ( సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మాజీమంత్రి హరీష్ రావును హైదరాబాదులోని కోకాపేటలోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మరియు శివంపేట మండలంలోని బి పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు.

# సహకరించినందుకు కృతజ్ఞతలు



- ఎస్ఐ సృజన

**నార్సింగి, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** మండల వ్యాప్తంగా ఆదివారం నాడు పోలీసుల పటిష్ట బందోబస్తు, విద్యుత్ ప్రమాదాలు సంభవించ కుండా విద్యుత్ శాఖ, తదితర శాఖల అధికారుల పర్యవేక్షణలో వినాయక నిమజ్జనాలు పూర్తి అయ్యాయి. వినాయక చవితి నాడు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను అత్యంత వైభవంగా అలంకరించిన వివిధ మండపాల్లో, కుల సంఘాల భవనాలలో, యూత్ అసోసియేషన్ల మండపాలలో, ఇండ్లలో ప్రత్యేక పూజలు, అన్న దానాలు వంటి ప్రత్యేక కార్యక్రమాలతో 11 రోజుల పాటు భక్తుల పూజలను అందుకున్న గణేష్ విగ్రహాలను ఎంతో ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. పట్టణ కేంద్రంలోని ఛత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, బక్కన్నగారి సంపత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభా యాత్రను ప్రారంభించారు. సకల విఘ్నాలను తొలగించే విఘ్నేషుని తో ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లేలా ఆశీర్వదించాలని పూజించారు. అనంతరం ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో రాజేందర్ రెడ్డి, సంపత్ రెడ్డిలకు ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ, వినాయక నిమజ్జనోత్సవాలు శాంతి పూర్వకంగా నిర్వహించడానికి సహకరించిన మండల ప్రజలకు స్థానిక ఎస్ఐ బీమరి సృజన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఎస్ఐ మీడియా తో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 74, పట్టణ కేంద్రంలో 34 వినాయక మండపాలు ఏర్పాటు చేశారని, ఆదివారం అన్ని విగ్రహాల నిమజ్జనం పూర్తి అవుతుందని తెలిపారు. వినాయక నవరాత్రుల లోనే ముస్లిం సోదరుల మిలాద్ ఉన్ నబీ పండుగ కూడా వచ్చిందని, కానీ పరస్పర సహకారం తో రెండు పండగలూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి పూర్వకంగా జరిగాయని, శాంతి పూర్వ వాతావరణం లో పండుగల నిర్వహణకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## వీరభద్ర స్వామి ఆలయంలో చండీ హోమం



**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** వీరభద్రస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం ముందు గల హోమగుండంలో పౌర్ణమి సందర్భంగా చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి పౌర్ణమి నాడు ఆలయంలో భక్తుల చేత చండీ హోమ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అమావాస్య రోజు రుద్ర హోమం ను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఎవరైనా పౌర్ణమి నాడు గాని అమావాస్యనాడు గాని ఆలయంలో నిర్వహించే హోమ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అశోక్ గౌడ్, ఆలయ సిబ్బంది సోమయ్య పాల్గొన్నారు

## చంద్రగ్రహణంతో ఆలయాలు మూసివేత



**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్) :** చంద్రగ్రహణంతో ఆదివారం మధ్యాహ్నం నుండి ఆలయాలను మూసివేశారు. సంపూర్ణ చంద్రగ్రహణం ఆదివారం రాత్రి రావడంతో గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయమును మధ్యాహ్నం ఆలయ బంధం చేశారు. గుమ్మడిదల లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సైతం మూసివేశారు. సోమవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం పూజలు నిర్వహించి ఆలయాన్ని తెరవడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# రక్తదాతలు సాటి మనిషికి ప్రాణ దాతలు

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- గుమ్మడిదలలో మిలాద్ మెగా రక్తదాన శిబిరం
- ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్




**గుమ్మడిదల, సెప్టెంబర్ 7 (సిరి న్యూస్)** రక్త దాతలు సాటి మనిషికి ప్రాణ దాతలుగా నిలుస్తారని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబీ పండుగ పర్వదినం పురస్కరించుకొని గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించి ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం మహా గొప్పదన్నారు గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో సృష్టిస్తున్న మానవుడు తమకు కావాల్సిన రక్తాన్ని మాత్రం సృష్టించలేకపోతున్నాడని రక్తదానం అన్ని దానాల కన్నా గొప్పదన్నారు. రక్తదానం ద్వారా మనిషి శరీరంలో ఆరోగ్యకరమైన మార్పులు చోటు చేసుకుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడి, షేక్ హుస్సేన్, సిఐ నయీముద్దీన్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జై భవాని యూత్ గణేష్ నిమజ్జన ఉత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 7 (సిరి న్యూస్):** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి జై భవాని యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహిళల కోలాటం, యువతీయువకుల నృత్యాలు, బాణాసంచాల పేలుళ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు. వినాయకునికి మహిళలు మంగళారతులతో పూజలు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర కొనసాగింది. గణేష్ నిమర్జనం సందర్భంగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. హోరా హోరీగా సాగిన వేలం పాటలో భవాని చిట్ ఫౌండ్స్ వారు అధిక ధర పలికి రూ. 1లక్ష 31వేల లకు లడ్డూను దక్కించుకున్నారు. రెండో లడ్డూ జనపలి మల్లా రెడ్డి 75 వేలకు దక్కించుకున్నారు. యువకులు, మహిళలు ఉన్నారు.







- తెగిపోతున్న బంధాలు
- ఒంటరి కుటుంబాలు ఎక్కువ
- కుటుంబ వ్యవస్థ చెదుదారి పదుతుంది

# కుంటుబడిపోతున్న ఉమ్మడి కుటుంబాలు

**(సిరి న్యూస్ గుమ్మడిదల) :** అప్పట్లో మంచి చెడు చెప్పడానికి ప్రతి కుటుంబంలో పెద్దలు ఉండేవారు ఆ పెద్దలు పిల్లలకు సమాజంలో చెడు నుండి దూరంగా బతకడానికి కావలసిన నీతి నైతికత నేర్పించేవారు. అప్పట్లో డబ్బు కొంచెం సమస్యగా ఉన్న కూడా ఉన్నదంతా పంచుకుంటూ అందరూ కలిసి సంతోషంగా ఉండేవారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు, పెదనాన్న, పెద్దమ్మ, చిన్ననాన్న, చిన్నమ్మలు ఇలా అన్ని ఓ బంధాల అల్లికలు ఉండేవి. పిల్లలు తప్పు చేస్తే కుటుంబమే వారిని సారీ చెప్పే అంతగా మారేంతగా తీసుకునేది. పిల్లలకు ప్రతి ఒక్కరిలోనూ భయం భక్తి ప్రేమ అభిమానం ఉండేది కొత్తగా వచ్చే అల్లుడు కానీ కోడలు గాని ఉమ్మడి కుటుంబంతో సరదాగా కలిసిపోయేవారు. అల్లుడికి తగిన తోటి కోడలికి తగిన బాధ్యత ఇలా ప్రతిదానికి ఒక పద్ధతి అనేది ఉండేది. ఆ కుటుంబంలో ఒకరితో ఒకరు బాధ్యతగా మెలగడం ఆదరించడం అదే కారణంగా ఆ కుటుంబ పరువు మర్యాదలతో వర్ధిల్లాలి అలాంటి ఉమ్మడి కుటుంబాలు పెద్దల చేత నడిచే ఒక గొప్ప రథంలో ఉండేది. ఇంటిని దేవాలయంలో చేస్తూ పెద్దలు ఆలయ శిఖరాల వెలిగే వారు. ఇప్పుడు వాటిని పక్కన పెట్టేశారు. పెద్దలను భారంగా భావిస్తూ దూరం చేస్తూ వాళ్ళను ఒంటరిగా విడిచి పెడుతున్నారు. వాళ్లకి ఏమీ లేదు హాయిగా దేవత మూర్తుల కాలం విలదీస్తున్నారు. ఈనాడు స్వేచ్ఛగా పథకాలని పల్లెటూళ్ల నుంచి పట్టణాలకు వచ్చిన జంటలు వాళ్ళు కట్టుకున్న ఇరుకు గదిలే సుఖం అనుకుంటున్నారు కానీ డబ్బు కోసం పరుగులు తీసే భార్యా భర్తలు బాధ్యతలు మరిచిపోయిన తల్లిదండ్రులను గౌరవించలేని పిల్లలు బాగుపడితే ఓర్చుకోలేని అన్నదమ్ములు దుమ్మెత్తిపోసే బంధువులు సెల్ ఫోన్ లో పలకరించే దిక్కుమాలిన బతుకులు ఇప్పుడు. మంచి చెప్పేవారు లేరు, వినేవారు లేరు, భయం లేదు, భక్తి లేదు, ప్రేమ ఒక నాటకం అభిమానం ఒక బూటకం నవ్వుని నటిస్తూ బతుకుతున్నారు.. అవసరం లేని బంధాలని పట్టుకొని అవసరమైన బంధాలని విడిచి బందీలుగా బతుకుతున్నారు ప్రతిరోజు వార్తల్లో కొన్ని సంఘటనలు చూస్తే బాధగానే ఉంటుంది. చాలా వరకు కుటుంబాలు రోడ్డున పడిపోతున్న పడిపోవడానికి కారణం మంచి చెడు చెప్పే పెద్దలు మనతో లేకపోవడం బలమైన ఉమ్మడి కుటుంబాలను వదిలేసి మనమే మన పునాదుల్ని బలహీనపరుచుకుంటున్నాం. ఉమ్మడి కుటుంబాలని తిరిగి స్వాగతిద్దామన పెద్దలను



గౌరవిద్దాం అన్న తల్లిదండ్రులను ప్రేమిద్దాం అన్న పిల్లలకు సంస్కారం నేర్పుదామన్నం మన సమాజానికి మంచి పంచుదాం ఒక్కటిగా జీవిద్దాం ఆనందంగా బతుకుదాం బంధాలు బలంగా నిలుపుదాం..



# గణపతి నిమజ్జన ఉత్సవం

### వేలంపాటలో భారీ ధరకు లడ్డును దక్కించుకున్న జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సుధా శ్రీనివాస్ గౌడ్

**అమీన్ పూర్, సెప్టెంబర్ 7 (సిరిన్యూస్) :** అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ శివాలయం చౌరస్తా వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలంతో శివాలయం చౌరస్తా పండుగవాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగ నిర్వహించిన లడ్డు వేలంపాటలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ భారీ రేటుపలికి నాలుగు లక్షల యాభై ఆరు వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు, అంతేకాక స్వామివారి పాదాల వద్ద ఉంచిన ఐదు వెండి నాణాల వేలంపాట కూడా ఉత్కంఠభరితంగా సాగింది. ఒకటవ కాయిన్ ను పల్లపు కొండల్, రెండవ కాయిన్ ను పెద్ద లక్ష్మణ్ చెరో యాభై ఒకటి వేల రూపాయలకు దక్కించుకోగా, మూడవ నాణ్యాన్ని సుజై అరవై వేలకు సొంతం చేసుకున్నాడు. నాలుగవ నాణ్యాన్ని సాయి ఎనభై వేల రూపాయలకు గెలుచుకోగా, చివరి 5వ నానేం ను ప్రవీణ్ లక్ష ఏడు వేల రూపాయలతో ఐదో దక్కించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగిన శోభాయాత్ర అనంతరం గణనాథుని బారి విగ్రహాన్ని బీరంగూడ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామ్ రెడ్డి, దండు రమేష్ యాదవ్, మల్లేష్, కుమారి శ్రీనివాస్ తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.